విశాఖపట్నం
వార్త
శనివారం 28, నవంబర్ 2015
16 పేజీలు

# కాస్ట్ మేనేజిమెంట్‌పై సదస్సు

ఏయు క్యాంపస్, నవంబర్ 27, ప్రభాతవార్త

సథరన్ ఇండియా రీజినల్ కౌన్సిల్, కాస్ట్ అకౌంట్స్ అఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో కాస్ట్ మేనేజిమెంట్‌పై జరగనున్న రెండు రోజుల సదస్సును శుక్రవారం రుషికొండలోని ఒక హోటల్‌లో ప్రారంభించారు. సదస్సులో కాస్ట్ అకౌంట్స్ అఫ్ ఇండియా ఉపాధ్యక్షులు సిఎంఎ మానస కుమార్ ఠాకూర్, స్టీల్ ప్లాంట్ డైరెక్టర్ ఫైనాన్స్ టి.వి.ఎస్.కృష్ణ కుమార్, ఐసిఎఐ విశాఖ చాప్టర్ ఛైర్మన్ పి.వి.ఎన్ మాధవ్, ఉక్కునగరం ఛాప్టర్ ఛైర్మన్ ఎస్.వి.బి.రామశర్మ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. జాతీయ ఆర్థిక విధానాలు, సహజ వనరులు సంరక్షణతో ఆర్థికాభివృద్ధి సాధించడం తదితర విషయాలపై సదస్సులో చర్చించారు.



సదస్సులో పాల్గొన్న వివిధ కంపెనీల ప్రతినిధులు

కార్యక్రమానికి పరిశ్రమలు, మేనేజి మెంట్, అకౌంటింగ్, చార్టెడ్ అకౌంటింగ్, కంపెనీ సెక్రటరీస్ తదితర రంగాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.

ఈనాడు
విశాఖపట్నం
సిటీ
శనివారం 28 నవంబరు 2015
16 పేజీలు

## పరిశ్రమల ఆర్థికాభివృద్ధిలో
# సీఎంఏల పాత్ర కీలకం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక పథకాల ప్రకారం వనరుల వినియోగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో కాస్ట్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్(సీఎమ్ఏ)ల పాత్ర కీలక పాత్ర పోషిస్తోందని ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) ఉపాధ్యక్షుడు, సీఎంఏ మానస్‌కుమార్ ఠాకూర్ అన్నారు. ప్రాంతీయ కాస్ట్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్ (సీఎంఏ)-2015 పేరిట ఐసీఏఐ, ఎస్ఐఆర్‌సీ సంయుక్త ఆధ్వర్యంలో విశాఖ, ఉక్కునగరం చాప్టర్ల పర్యవేక్షణలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న సదస్సు శుక్రవారం విశాఖలోని ఓ రిసార్ట్స్ (ఋషికొండ)లో ప్రారంభమైంది. జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించిన మానస్‌కుమార్ ఠాకూర్ మాట్లాడుతూ పరిశ్రమలకు సంబంధించి అన్ని ఆర్థిక లావాదేవీలను సమగ్రంగా పరిశీలన చేసి వ్యయాలను తగ్గించే ఆలోచన చేస్తే పరిశ్రమలు లాభాల బాటలో పయనిస్తాయన్నారు. రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్(ఆర్ఐఎన్ఎల్) ఫైనాన్స్ డైరెక్టర్ టి.వి.ఎస్.కృష్ణకుమార్ మాట్లాడుతూ పరిమితవనరులు, అపరిమిత అవసరాల మధ్య సమన్వయం సాధించడం ద్వారానే ఆర్థికాభివృద్ధి సాధ్యమన్నారు. విశాఖ, ఉక్కునగరం చాప్టర్ల ఛైర్మన్లు (సీఎమ్ఏలు) పి.వి.ఎస్.మాధవ్, ఎస్.వి.బి.రామశర్మ విశాఖలో అందుబాటులో ఉన్న సహజవనరులు, పరిశ్రమలు, ఖనిజసంపద తదితర అంశాలను వివరించారు. ఐసీఏఐ, ఎస్ఐఆర్‌సీ ఛైర్మన్ కె.సన్యాసిరావు మేక్ ఇన్ ఇండియా గురించి, సమాజాభివృద్ధిలో సహజవనరుల పాత్ర గురించి మాట్లాడారు. రవికాంత్ (ఐఏఎస్), సీఎంఏ కె. నరసింహమూర్తి, వికాస్‌సాహు, సుభాషిణి తదితరులు జీఎస్‌టీ వల్ల కలిగే లాభ, నష్టాలపై ప్రసంగించారు. కార్యక్రమానికి ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా సెంట్రల్, రీజనల్ కౌన్సిల్ సభ్యులు, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వివిధ ఇనిస్టిట్యూట్ల సభ్యులు హాజరయ్యారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మానస్‌కుమార్ ఠాకూర్

vizag
CHRONICLE
SATURDAY | 28 NOVEMBER 2015







Director, Finance of RINL-VSP, TVS Krishna Kumar along with vice-president of ICAI, Manas Kumar Thakur and others release a brochure during the inaugural session of Regional CMA Summit 2015 at Rushikonda in Visakhapatnam on Friday. RIGHT: Delegates at the summit.

# Two-day CMA regional summit inaugurated

DC CORRESPONDENT
VISAKHAPATNAM, NOV. 27

The two-day Cost and Management Accountant (CMA), regional summit, was inaugurated here on Friday.

The CMA summit is being organised by the southern India Regional Council of the Institute of Cost Accountants of India and hosted by Visakhapatnam and Ukkunagaram Chapters of Cost Accountants.

The theme of the summit is "Cost and Management Accountant (CMA) – A Game Changer in Strengthening the National Economy through sustainable management of Natural Reso[illegible]

**The Visakhapatnam Chapter, established in 1961, commenced the operations from 1965. It is celebrating the golden jubilee this year.**

dent, C.M.A. Manas Kumar Thakur, explained the importance of the theme of the summit.

"The natural resources reservation, mobilisation and proper utilisation of natural resources is most important. The strength of the nation depends on how the natural resources are used," he said.

RINL, director (finance), T.V.S. Krishna Kumar, who took part in the inaugural ceremony as the guest of [illegible]

the manufacturing industry. The cost accountants has major role in better utilisation of natural resources, he said.

The management concepts are identified as important for national growth in 20th century, for 21st century recognised the cost accountancy and cost management as important for sustainable national growth, he added. \He released the souvenir of the summit.

Chairman of the Vizag chapter, P.V.N. Madhav, explained the importance of Visakhapatnam.

He briefed about the Visakhapatnam Chapter [illegible]

CHRONICLE
SATURDAY | 28 NOVEMBER 2015
City
PAGE 2
SATURDAY | 28 NOVEMBER 2015 | VISAKHAPATNAM





Director, Finance of RINL-VSP, TVS Krishna Kumar along with vice-president of ICAI, Manas Kumar Thakur and others release a brochure during the inaugural session of Regional CMA Summit 2015 at Rushikonda in Visakhapatnam on Friday. RIGHT: Delegates at the summit.

# Two-day CMA regional summit inaugurated

DC CORRESPONDENT
VISAKHAPATNAM, NOV. 27

The two-day Cost and Management Accountant (CMA), regional summit, was inaugurated here on Friday.

The CMA summit is being organised by the southern India Regional Council of the Institute of Cost Accountants of India and hosted by Visakhapatnam and Ukkunagaram Chapters of Cost Accountants.

The theme of the summit is "Cost and Management Accountant (CMA) – A Game Changer in Strengthening the National Economy through sustainable management of Natural Resources."

Institute of Cost Accountants of India, vice-president, C.M.A. Manas Kumar Thakur, explained the importance of the theme of the summit.

**The Visakhapatnam Chapter, established in 1961, commenced the operations from 1965. It is celebrating the golden jubilee this year.**

"The natural resources reservation, mobilisation and proper utilisation of natural resources is most important. The strength of the nation depends on how the natural resources are used," he said.

RINL, director (finance), T.V.S. Krishna Kumar, who took part in the inaugural ceremony as the guest of honour explained the conservation of the natural resources impacts on the sources available to the manufacturing industry. The cost accountants has major role in better utilisation of natural resources, he said.

The management concepts are identified as important for national growth in 20th century, for 21st century recognised the cost accountancy and cost management as important for sustainable national growth, he added. \He released the souvenir of the summit.

Chairman of the Vizag chapter, P.V.N. Madhav, explained the importance of Visakhapatnam.

He briefed about the Visakhapatnam Chapter, established in 1961 and commenced the operations from 1965. The chapter is celebrating the golden jubilee this year.

VISAKHAPATNAM

THE HINDU • SATURDAY, NOVEMBER 28, 2015

# 'Cost accountants are game-changers'

SPECIAL CORRESPONDENT

**VISAKHAPATNAM:** Costing is critical for achieving competitiveness and it has become all the more important in the scenario of globalisation, Director (Finance) of Rashtriya Ispat Nigam Limited T.V.S. Krishna Kumar has said.

Delivering the keynote address at the Southern Regional Summit (2015) of the Institute of Cost Accountants of India here on Friday, he spoke on the role of a cost and management accountant in the company. "The cost accountant has to assist the management in taking all key decisions and it is no exaggeration to say that he is the prime mover and game changer," Mr. Krishna Kumar observed.

విశాఖ సిటీ | శనివారం | నవంబర్ | 28 | 2015

సాక్షి

ు.. ఆరోగ్యానికి బాటలు

్ అవసరం



## ఆర్థికాభివృద్ధిలో సీఎంఏ కీలక పాత్ర

అరిలోవ :

ఆర్థికాభివృద్ధిలో కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంట్(సీఎంఏ) కీలక పాత్ర పోషిస్తుందని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఇన్ ఇండియా వైస్ చైర్మన్ మానస్ కుమార్ ఠాకూర్ తెలిపారు. నగర శివారు రుషికొండ దరి సాయిప్రియ రిసార్ట్స్‌లో శుక్రవారం 'రీజనల్ సీఎంఏ సమిట్-2015' పేరిట రెండు రోజుల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో సీఎంఏ ప్రాధాన్యం సంతరించుకుందన్నారు. అకౌంట్స్ రాయడం పాత పద్ధతిని, వాటిని మేనేజ్ చేయడం ప్రస్తుత విధానమన్నారు. పరిశ్రమల్లో ఖర్చులు తగ్గించి మంచి లాభాలను సాధించడానికి సీఎంఏ ద్వారా సాధ్యపడుతుందని తెలిపారు. విశాఖ చాప్టర్ చైర్మన్ సీఎంఏ మాధవ్ మాట్లాడుతూ దేశ ఆర్థికాభివృద్ధికి ఎలా తోడ్పడగలమనే దానిపై ఈ సమిట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఉక్కునగరం చాప్టర్ ఎస్.వి.వి రామశర్మ, ఐసీఏఐ-ఎస్.ఐ.ఆర్.సి చైర్మన్ సన్యాసిరావు, టెక్నికల్ కమిటీ చైర్మన్ సీఎస్ఏయు లక్ష్మణరావు, సమిట్ ముఖ్య ఉద్దేశాలను వివరించారు. ఇందులో భాగంగా రీజనల్ సీఎంఏ సమిట్-2015కు సంబంధించిన సావనీర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన నిష్ణాతులైన సీఎంఏ ప్రతినిధులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
ఆంధ్రప్రభ
శనివారం, 28 నవంబర్ 2015
12 పేజీలు



# ఆర్థిక వ్యవస్థ పరిపుష్టికి అకౌంటెన్సీ అవసరం

## ● ఐసీఏఐ ఉపాధ్యక్షుడు మానస్ కుమార్ ఠాకూర్

**విశాఖపట్నం, నవంబర్ 27 (కెఎన్ఎన్) :** దేశ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టికి కాస్టు అకౌంటెంట్‌ల పాత్ర ఎంతో ముఖ్యమైనదని ఐసీఏఐ ఉపాధ్యక్షులు మానస్ కుమార్ ఠాకూర్ పేర్కొన్నారు. వనరుల సక్రమ వినియోగంతో పాటూ వ్యవస్థాగత పురోభివృద్ధి సాధనలో కాస్ట్అకౌంటెంట్‌ల ప్రమేయం ఎంతో కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖపట్నంలోని ఓ ప్రయివేట్ ప్రాంగణంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్టు అండ్ వర్క్స్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీడబ్ల్యూఏ) విశాఖపట్నం, ఉక్కునగరం చాప్టర్‌లు సంయుక్తంగా శుక్రవారం నిర్వహించిన సదరన్ ఇండియా రీజినల్ కౌన్సిల్ రీజినల్ సిఎంఏ సమ్మిత్ 2015) రెండు రోజుల సదస్సు తొలి రోజు కార్యక్రమంలో మానస్ కుమార్ ఠాకూర్ ప్రధాన ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేగవంతమైన అభివృద్ధి, ఆర్థిక పురోభివృద్ధి నేపధ్యంలో కాస్ట్ అకౌంటెంట్లు సమర్ధవంతమైన పాత్రను పోషించాలని ఆయన సూచించారు. నియంత్రణ, నాణ్యత, సామర్థ్యం, సరళత వంటివన్నీ ప్రామాణికంగా సాగుతుండాలని, అవసరమైన సమాచారం వ్యవస్థలు సకాలంలో అందివ్వడంతో పాటూ ఆర్థికపాలనలోనూ చాకచక్యం చూపాల్సి ఉంటుందన్నారు. ఆదాయంతో పాటూ వ్యయ నియంత్రణ కూడా అత్యంత ముఖ్య భూమిక వహిస్తుందని ఆయన భావిస్తూ కాస్టు అకౌంటెంలు సమర్ధతగా వ్యవహరిస్తేనే జాతి ఆర్థిక పురోగతిపైనా ఇది ఆశాజనకమైన ఫలితాలను ఇవ్వగలదని పేర్కొన్నారు. సంస్థపట్ల సద్భావం కలిగి ఉండి, అంకితభావంతో కూడిన ప్రయత్నంతో నిర్దేశిత లక్ష్యాలను అధిగమించేందుకు వీలవుతుందని ఈ సందర్భంగా ఆయన భావించారు. భవిష్యత్తు తరాలకూ, దేశ ఆర్థిక పరిపుష్టిలోనూ కాస్ట్ అకౌంటెంట్‌లు మరింత ప్రత్యేక దృష్టి నిలపాలని ఈసందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక అతిథి స్టీల్ ప్లాంట్ ఫైనాన్స్ డైరెక్టర్ సిఎ టీపీఎస్ కృష్ణకుమార్ మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా ఆర్థిక పర్వం పూర్తిగా అందుబాటులో ఉందన్నారు. అత్యంత వేగవంతమైన మార్పులు ఆర్థికపరంగా చోటు చేసుకుంటున్నాయని ఆయన చెబుతూ 2014లో 34 శాతం, 2015లో 34.5 శాతం కనిపించిన ఆర్థిక పరంపర 2016 నాటికి 36 శాతం కాగలదని ఆయన భావించారు. కాస్టు కంట్రోల్, ఆర్థిక నిర్వహణపైనే సమాజం సరళంగా వ్యవహరించగలదని ఆయన చెబుతూ 12వ ఆర్థికసవరణల గురించి కూడా ఆయన ప్రస్తావించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, కాస్టు నియంత్రణ, వినియోగదారులకు మెరుగైన సేవలు, సత్వర, సక్రమ అమలు వంటి అంశాలు కాస్టు అకౌంటెంట్లు, కాస్టు అకౌంట్స్ మేనేజ్‌మెంట్ వ్యవస్థలపైనా ఉందన్నారు. ప్రతి లావాదేవీని టెక్నాలజీతో కూడిన వ్యాపారంగా నడపాల్సి ఉందని ఆయన చెబుతూ అవసరమైన సమాచారాన్ని పూర్తిగా అందించాల్సిన బాధ్యత సంబంధిత సంస్థలపైనే ఉంటుందన్నారు. సమర్ధవంతమైన నిర్వహణ ద్వారా 1990 సంవత్సరంకూ ఇప్పటికీ కాస్టు అకౌంటెంట్‌ల ప్రాముఖ్యత సమాజంలో పెరిగిందన్నారు. కార్యక్రమ టెక్నికల్ కమిటీ కన్వీనర్ యూ లక్ష్మణరావు నిర్వహణ కార్యక్రమథీమ్‌ని ఆవిష్కరించారు. ప్రతి ఉత్పాదన ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ సహజ వనరుల వినియోగం ద్వారానే ఉంటుందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ వీటిపైనే ఆధారపడి ఉంటుందని ఆయన చెబుతూ 1950 నుంచి దశల వారీగా చోటు చేసుకున్న ఆర్థిక పరిణామాలను ఆయన విశదీకరించారు. కాస్టు కంట్రోల్ అన్నది సమన్వయం, సమర్ధత, అమలు వంటి ప్రధాన అంశాలపై ఆధారపడి ఉంటుందని ఆయన భావించారు. టెక్నికల్ కమిటీ చైర్మన్ శంకర్ పి.పాణిక్కర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక సవాళ్లను ఎదుర్కొనేలా సమాజం సంసిద్ధంగా ఉండాలన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా వ్యవస్థ బలపడి, ధీటుగా సిద్ధమవ్వాలన్నారు. నష్టాలు చవిచూసాక పోస్టుమార్టం జరుపుకునే కంటే, పరిశ్రమల ఆర్థిక అవసరాల పరంగా అవసరమైన వేళ అవసరమైన నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం ద్వారా అధిగమించవచ్చని చెప్పారు. ఐసీఏఐ, చైర్మన్ కె.సన్యాసిరావు మాట్లాడుతూ దేశ పురోగతికి ఆర్థికవేత్తల అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం బహుళజాతి సంస్థలు తమ పెట్టుబడులతో భారత దేశం పట్ల ఆసక్తిగా చూస్తున్నామని చెప్పారు. ఈ నేపధ్యంలో కాస్టు అకౌంటెంట్ల సమర్ధవంతమైన పాత్ర సమాజానికి ఎంతైనా ఉందన్నారు. నిర్మాణ రంగం, ఉత్పత్తి రంగం ఇలా అనేక రంగాల్లో ఆర్థిక వేత్త అవసరం ముడిపడి ఉందని చెబుతూ దేశంలో ఉన్న అత్యున్నత గనుల సంపదను ఒక్క శాతం కూడా పూర్తిగా సద్వినియోగం చేసుకోలేకపోతున్నామని చెప్పారు. రాష్ట్రప్రభుత్వం కూడా సహజ వనరుల సద్వినియోగం లక్ష్యంగా ఉండడం అభినందనీయం అన్నారు. సమాజ ప్రయోజనానికి ఆర్థిక వేత్తల కృషి అత్యంత ముఖ్యమైనదనిగా ఆయన పేర్కొన్నారు. ఉక్కునగరం చాప్టర్ చైర్మన్ ఎన్.వి.బి.రామశర్మ, విశాఖపట్నం చాప్టర్ చైర్మన్ పి.వి.ఎన్ మాధవ్‌లు మాట్లాడుతూ విశాఖపట్నం ఒకప్పటి మత్స్యపాలెం అని నేడు ప్రఖ్యాత కర్మాగారాలు, పరిశ్రమల స్థాపనతో డెస్టినీ ఆఫ్ సిటీగా ఎలా అభివృద్ధి చెందిందీ వివరించారు. కార్యక్రమంలో ఎన్.వి.ఎస్.రామసాయి, కె.నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు. సుహాసిని ఆనంద్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.



ఆంధ్రభూమి

విశాఖపట్నం



# దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానంతో మేలు




సదస్సులో మాట్లాడుతున్న ఐసిఎఐ దక్షిణ భారత ప్రాంతీయ మండలి ఉపాధ్యక్షుడు మానస్ ఠాకూర్

**ఆంధ్రభూమి బ్యూరో**

విశాఖపట్నం, నవంబర్ 27: దేశ వ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమలు చేయడం వల్ల ఎంతో మేలు కలుగుతుందని ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసిఎఐ) వక్తలు అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఇక్కడ సాయిప్రియా రిసార్ట్సులో దక్షిణ భారత ప్రాంతీయ మండలి, విశాఖ చాప్టర్ ఆధ్వర్యంలో రెండు రోజుల సదస్సు ప్రారంభించారు. దేశంలో స్థిరమైన జాతీయాదాయానికి సహజ వనరులు ఎలా వినియోగించాలనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్ ఉపాధ్యక్షుడు మానస్ కుమార్ ఠాకూర్ మాట్లాడుతూ సహజ వనరులను భావి తరాలకు అందించేందుకు వాటిని సక్రమ మార్గంలో వినియోగించాలన్నారు. అలాగే సహజ వనరులు దుబారా కాకుండా చూడాలన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఆర్ఐఎన్ఎల్ డైరెక్టర్ టివిఎస్ కృష్ణకుమార్ మాట్లాడుతూ సహజ వనరుల వినియోగంపైనే తయారీ రంగం ఆధారపడి ఉందన్నారు. విశాఖ చాప్టర్ ఛైర్మన్ పివిఎస్ మాదవ్ మాట్లాడుతూ విశాఖ చాప్టర్ ఏర్పడి 50 ఏళ్లు కావస్తుందన్నారు. దేశాభివృద్ధికి స్థిరమైన వృద్ధి సాధించడం ముఖ్యమన్నారు. వృధాను అరికట్టడంతో పాటు సహజ వనరులను అభిలషణీయ స్థానం వరకు ఉత్పత్తి చేయడం అవసరమన్నారు. దాంతోపాటు పర్యావరణాన్ని కాపాడుకోవడం అవసరమన్నారు. ఈ సందర్భంగా త్వరలో అమలు కానున్న జిఎస్‌టి విధానం ఎలా ఉండాలనే అంశంపై చర్చించారు. జిఎస్‌టిని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐసిఎఐ కృషి చేయాలన్నారు. జిఎస్‌టి వల్ల ప్రధానంగా ఏకీకృత పన్ను విధానం అమల్లోకి వస్తుందన్నారు. అయితే ఈ విధానాన్ని తమిళనాడు, మహారాష్ట్ర వ్యతిరేకిస్తున్నాయన్నారు. త్వరలోనే ఈ సమస్య కొలిక్కి రానుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐఆర్‌సి ఛైర్మన్ కె.సన్యాసిరావు మాట్లాడుతూ మేక్ ఇన్ ఇండియా భావనను నిజం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రవికాంత్, కె.నర్సింహమూర్తి, ఎన్ఇఎస్ రామసాయి, వికాస్ షా, సుభాషిని, కెవిఎస్ లావణ్య, ఎబి నవాల్, హరిహర ప్రసాద్, వి.కల్యాణ్ రామన్ తదితరులు వివిధ అంశాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటకకు చెందిన కాస్ట్ అకౌంటెంట్లు పాల్గొన్నారు.

EENADU
ఆదివారం
29 నవంబరు 2015

## ముగిసిన 'సీఎంఏ- 2015' సదస్సు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: దేశంలో పుష్కలంగా ఉన్న
ఖనిజసంపద, సహజవనరులను దుర్వినియోగం చేయ
కుండా పక్కాగా వ్యవహరించినప్పుడే భావితరాలకు
ప్రయోజనం చేకూరుతుందని వక్తలు స్పష్టం చేశారు.
రుషికొండలో 'ప్రాంతీయ కాస్ట్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్
(సీఎంఏ)-2015' సమ్మిట్ పేరిట రెండు రోజులుగా జరి
గిన సదస్సు శనివారం ముగిసింది. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్
కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ), ఎస్ఐఆర్‌సీ
సంయుక్తాధ్వర్యంలో విశాఖ, ఉక్కునగరం చాప్టర్ల పర్యవే
క్షణలో ఈ సదస్సు నిర్వహించారు. అతిథులుగా హాజ
రైన ఐసీఏఐ, ఎస్ఐఆర్‌సీ(ఇండియా) వివిధ స్థాయిల
ఛైర్మన్లు పి.వి.భట్టడ్, కె.సన్యాసిరావు తదితరులు ప్రసం
గించారు. ఆంధ్రప్రదేశ్‌లో మున్ముందు ఎక్కువగా
రానున్న ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీలకు సహ
జవనరుల సంపద చాలా అవసరమన్నారు. విశాఖ,
ఉక్కునగరం చాప్టర్ల ఛైర్మన్లు(సీఎంఏలు) పి.వి.ఎస్.
మాధవ్, ఎన్.వి.బి.రామశర్మ మాట్లాడుతూ మన సహ
జవనరులు, ఖనిజసంపదను పరిరక్షిస్తూ ఎక్కువ పరిశ్ర
మలు స్థాపించి అధికశాతం మందికి ఉపాధి కల్పించా
ల్సిన బాధ్యత ఉందన్నారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్
అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా సెంట్రల్, రీజనల్ కౌన్సిల్
సభ్యులు కూడా మాట్లాడారు.

ఆంధ్రజ్యోతి
విశాఖ సిటీ
andhrajyothy.com

## ముగిసిన రీజనల్ సీఎమ్ఏ సమ్మిట్ -2015

సాగర్‌నగర్: స్థానిక రుషికొండ సాయిప్రియా రిసార్ట్స్‌లో జరుగుతున్న రీజనల్ సీఎమ్ఏ సమ్మిట్-2015 శనివారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి సదరన్ రీజనల్ కౌన్సిల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ కె.సన్యాసిరావు, ఐసీఏఐ ప్రెసిడెంట్ సీఎమ్ఏ పి.వి.భట్టడ్ ముఖ్యఅతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనదేశంలో ఖనిజ సంపద, సహజ వనరులు పుష్కలంగా వున్నాయన్నారు. వాటిని విచ్చలవిడిగా వాడకుండా భవిష్యత్‌తరాలకు అందివ్వాలని సూచించారు. మన రాష్ట్రంలో 615 మెట్రిక్ టన్నుల బాక్సైట్ నిలువలు వున్నాయని వాటిని మనం వినియోగించుకోలేకపోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ చాప్టర్ ఛైర్మన్ సీఎమ్ఏ పి.వి.ఎస్. మాధవ్, ఈపీడీసీఎల్ ఉన్నతాధికారి ప్రతాప్, దక్షిణాది రాష్ట్రాలకు చెందిన సీఎమ్ఏలు పాల్గొన్నారు.